నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

గంగా జమున తెహజీబ్ హైదరాబాద్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమం

హ్యాట్రిక్ విజయంతో కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలి

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

జలవిహార్‌లో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం



జలవిహార్‌లో కాంగ్రెస్ మైనార్టీ నేతలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించి విజయ సంకేతం చూపుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో హోంమంత్రి మహమూద్ అలీ, తదితరులు

# నగరంలో ఒక్క రోజూ కర్ఫ్యూ లేదు

《 బీఆర్‌ఎస్ హయాంలోనే మత సామరస్యం 》

**తెలంగాణ** ఏర్పడ్డాక ఏ ఒక్కరోజూ నగరంలో కర్ఫ్యూ లేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌లో గంగా జమున తెహజీబ్ తరహాలో మతసామరస్యం వెల్లివిరిసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. జలవిహార్‌లో హైదరాబాద్ జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన మైనార్టీ నేతలతో ఆయన ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. హోంమంత్రి మహమూద్ అలీతో పాటు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు షేక్ అబ్దుల్ సొహైల్, అర్షమ్ అదిల్‌కు గులాబీ కండువాకప్పి మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మైనార్టీలకు మిత్రులెవరో, శత్రువులెవరో తెలుసుకుని ఓటేయాలన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరాయని, హ్యాట్రిక్ విజయంతో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)**

# రిక్తహస్తం

మహానగరంలో కాంగ్రెస్ ఖాళీ

రెండో జాబితాతో భగ్గుమన్న అసమ్మతి

బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు

కారెక్కేందుకు కాంగ్రెస్ నేతల క్యూ

మహానగరంలో అసలే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ పరిస్థితిపై రెండో జాబితా పిడుగుపాటులా తయారైంది. ఉన్న పది మందిలో ఒకరికి టికెట్ ఇస్తే మిగతా వారంతా ఉడాయిస్తారని ముందుగానే ఊహించిన కాంగ్రెస్ అధిష్ఠానం తప్పని పరిస్థితుల్లో ఈ నెల 27న రెండో జాబితాను విడుదల చేసింది. అందులో మహానగర పరిధిలో పదకొండు స్థానాలు ఉండగా, ఆయా నియోజకవర్గాల్లో అసంతృప్త నేతలు ఒక్కసారిగా భగ్గుమన్నారు. కొనసాగింపుగా ఆయా నియోజకవర్గాల్లో టికెట్ వచ్చిన వారు మినహా మిగిలిన వారు గులాబీ పార్టీలోకి సర్దుబాటు అవుతుండటంతో గ్రేటర్ కాంగ్రెస్ ఖాళీ అవుతున్నది. టికెట్ ఇచ్చిన వారికి పార్టీలో ఉన్న స్థానిక నేతలు కూడా సహాయ నిరాకరణ చేయడం కొసమెరుపు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)**



## నాడు నిరసనలు..

# నేడు జల సిరులు

కాలం ఏదైనా గొంతెండని భాగ్యనగరం

విశ్వనగరానికి శాశ్వత జలధారలు

తొమ్మిదిన్నరేండ్లలో 9 ప్రధాన ప్రాజెక్టులు

340 ఎంజీడీల నుంచి 555 ఎంజీడీల సరఫరాకు పెంపు

నీటి కష్టాలు లేకుండా భారీ రిజర్వాయర్లు

వందేండ్లకు భరోసానిచ్చే కేశవాపూర్ రిజర్వాయర్

కృష్ణా జలాల తరలింపు శాశ్వత ప్రాజెక్టుగా సుంకిశాల

ఓఆర్ఆర్ కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలకు పుష్కలంగా నీరు

పేదలకు ఉచితంగా రూ.920 కోట్ల విలువైన జలాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

**ఉమ్మడి పాలనలో** గుక్కెడు నీటి కోసం అల్లాడిన భాగ్యనగరంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం జలసిరులు పారించింది. మహానగరానికి తాగునీటి సరఫరా కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి.. తాగునీటి పథకాలు రూపొందించి.. నగర తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చింది. కాలం ఏదైనా.. నేడు తాగు నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగుతున్నది. 'కేశవాపూర్' రిజర్వాయర్ వందేండ్లకు తాగు నీటి భరోసా ఇవ్వనున్నది.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)**